# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 202. ఎడిటర్: సింగిడి అమృత్ తెలంగాణ శనివారం.14.06.2025 పేజీలు :8, వెల:రూ.2.00


## యూరియా పై చేతులెత్తేసినట్లేనా...?

**జూన్ నాటికి రాష్ట్రానికి రావలసింది 5 లక్షల మెట్రిక్ టన్నులు...**

**ఇప్పటివరకు వచ్చింది 2.19 లక్షల మెట్రిక్ టన్నులు...**

**యూరియా కోసం మూడుసార్లు కేంద్రానికి లేఖ రాసిన మంత్రి తుమ్మల...**



అమృత్ తెలంగాణ హైదరాబాద్ న్యూస్ : యూరియా కోసం అన్నదాతలు దుకాణాల ముందు క్యూలైన్లలో నిలబడాల్సిన పరిస్థితి తప్పేలా లేదు. వానకాలం సీజన్కు కేంద్ర ప్రభుత్వం కేటాయించిన యూరియాను సరఫరా చేయడం లేదని రాష్ట్ర ప్రభుత్వమే ఆందోళన వ్యక్తం చేస్తుండడంతో రైతులు దిక్కులు చూసే పరిస్థితి ఏర్పడింది. రాష్ట్రంలో సాగు విస్తీర్ణం పెరుగుతుండటంతో యూరియా కేటాయింపులు పెంచాలన్న రాష్ట్ర విజ్ఞప్తిని పట్టించుకోని కేంద్రం.. గత సీజన్లో మాదిరిగానే 9.80 లక్షల మెట్రిక్ టన్నులు కేటాయించింది.

ఈ మేరకు నెలవారీ సరఫరా ప్రణాళికను రాష్ట్రానికి పంపించింది. దాని ప్రకారం ఏప్రిల్ నుంచే కోటాను పంపించాలి. గత సంవత్సరం సీజన్ ప్రారంభానికి ముందే 5 లక్షల టన్నుల యూరియాను పంపింది. అదే తరహాలో ఈ ఏడాది కూడా సీజన్ ఆరంభానికి ముందే 5 ఎల్ఎంటీ యూరియాను నిల్వ ఉంచుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ చేసిన ప్రయత్నం ఫలించలేదు. జూన్ నాటికి రాష్ట్రానికి 5 ఎల్ఎంటీ యూరియా రావాల్సి ఉండగా, ఇప్పటి వచ్చింది 2.19 ఎల్ఎంటీ మాత్రమే. మే, జూన్ నెలల్లో 3.70 ఎల్ఎంటీ రావాలి. కానీ, 1.14 ఎల్ఎంటీ కోత పడుతోందని అధికారులు తెలిపారు.

### మంత్రి లేఖ రాసినా స్పందన కరువు...

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్రావు ఆదేశంతో రాష్ట్రంలో యూరియా కొరతపై గత నెల 19న వ్యవసాయశాఖ అదనపు సంచాలకుడు విజయ్కుమార్ ఢిల్లీకి వెళ్లి ఉన్నతాధికారులతో చర్చించారు. జూన్ లో కంపెనీల వారీ కేటాయింపులు జరిగే సమయంలో మే 26 న మరోసారి ఢిల్లీకి వెళ్లి చర్చలు జరిపారు.గత రెండు నెలల కేటాయింపులలో ఎక్కువభాగం విదేశాల నుంచి దిగుమతి చేసుకునే యూరియా ఉండటం, అది సరైన సమయానికి రాకపోవడంతో సమస్య తలెత్తుతోంది. దీంతో జూన్ కోటాలో అయినా స్వదేశీ యూరియా సరఫరా చేయాలని మంత్రి తుమ్మల లేఖల ద్వారా కేంద్రాన్ని కోరారు. కేంద్రం జూన్ లో కేటాయించిన 1.70 ఎల్ఎంటీలో 67 శాతం ఇంపోర్టెడ్ యూరియానే కేటాయించింది.గత రెండు నెలల కేటాయింపులలో తక్కువగా సరఫరా చేసిన 1.14 ఎల్ఎంటీ పై కూడా కేంద్రం నుంచి ఎలాంటి స్పందన లేదు. దీంతో రెండుమూడు రోజుల్లో వ్యవసాయ డైరెక్టర్ ను ఢిల్లీకి పంపిస్తున్నారు. నైరుతి రుతుపవనాలు ముందుగానే రావటంతో జూన్ వరకు కేటాయించిన మొత్తాన్ని నిర్ణీత సమయంలో సరఫరా చేయాలని తుమ్మల మూడవసారి కేంద్రానికి లేక రాశారు.

### ఆర్ఎఫ్సీఎల్లో నిలిచిన ఉత్పత్తి

రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్ లిమిటెడ్ (ఆర్ఎఫ్సీఎల్)లో వార్షిక మరమ్మతుల కారణంగా మే 6 నుంచి ఉత్పత్తి నిలిచిపోయింది. హీట్ ట్రాన్స్ఫర్ రిఫార్మర్, అమ్మోనియా పై ప్లాన్లు, ఇతర యంత్రాల నిర్వహణ కోసం ఈ రిపేర్లు చేపట్టారు. జూన్ రెండో వారంలో ఉత్పత్తి పున:ప్రారంభమయ్యే అవకాశం ఉంది.

గత ఏడాది ఆర్ఎఫ్సీఎల్లో 11.94 ఎల్ఎంటీ యూరియా ఉత్పత్తి అయితే, రాష్ట్రానికి 4.68 ఎల్ఎంటీ సరఫరా చేసింది. మిగతాది నేషనల్ పూల్లో భాగంగా ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసింది. ఈసారి ఆర్ఎఫ్సీఎల్లో ఉత్పత్తి అయ్యే యూరియాను ఎక్కువగా తమకే ఇవ్వాలని కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరినప్పటికీ ఇంకా స్పందన రాలేదు.

## నేల తల్లికి సూక్ష్మ బహుమతి....



**అతిగా పురుగు మందుల వాడకంతో పొలాల్లో పేరుకుపోయిన విషలకు సూక్ష్మజీవులు విరుగుడు కానున్నాయి... సారం కోల్పోయిన భూములకు అవి జీవ జావాలను ఇవ్వనున్నాయి హైదరాబాదులోని ఓయూ మైక్రో బయాలజీ విభాగం ఈ దిశగా చేసిన పరిశోధనలు కొత్త ఆశలు రేకెత్తిస్తున్నాయి...... ఈ సూక్ష్మజీవులు ప్రత్యేకం...** ఓయూ మైక్రో బయాలజీ విభాగంలో సందీప్త బూర్గుల ఆధ్వర్యంలో విద్యార్థులు మూడేళ్ల నుంచి ఈ పరిశోధన చేస్తున్నారు ముందుగా దేశ విదేశాల్లో జరుగుతున్న పరిశోధనల వివరాలు సేకరించి వాటికి భిన్నంగా ప్రయోగాలు ప్రారంభించారు రైతులు పంట పొలాల్లో మోతాదుకు మించి పెస్టిసైడ్స్ వినియోగించిన ఆ భూముల్లో కొన్ని సూక్ష్మజీవులు బతికే ఉన్నట్లు గుర్తించారు వీటిలో 12 రకాల సూక్ష్మజీవులను సేకరించి ప్రయోగశాలలో వడపోసి ఐదింటిని ఎంపిక చేసుకున్నారు వీటిని కృత్రిమంగా పెంచి పంట పొలాల్లో ప్రవేశపెడితే భూముల్లో విష ప్రభావాన్ని గణనీయంగా తగ్గించేందుకు వీలుంటుందని నిర్ధారణకు వచ్చారు......

### ఏం చేశారంటే......

ఇంక్యుబెటర్ లో పెంచిన సూక్ష్మజీవులను విష తుల్యమైన నీళ్లల్లో విడిచి పెడితే 75 నుండి 90 శాతం వరకు క్రిమిసంహారక మందుల అవశేషాలను తొలగించాయని రుజువు చేశారు వీరి పరిశోధనల పత్రాలను అంతర్జాతీయ జర్నల్ బ్రెజిలియన్ జర్నల్ ఆఫ్ మైక్రో బయాలజీ ఇటీవలే ప్రచురించింది ఈ విధానంపై ప్రపంచవ్యాప్తంగా పరిశోధన సంస్థలు ప్రయోగాలు చేస్తున్న 90% శాతం వరకు క్రిమిసంహారక మందుల అవశేషాలను తొలగించడం మెరుగైన విధానమని ప్రొఫెసర్ సందీప్తి బూర్గుల తెలిపారు రైతులకు ఉపయోగపడేలా దీన్ని రూపొందించి పూర్తి వివరాలను వెల్లడిస్తామని వివరించరు......

### పండ్లు కూరగాయల్లో...

రైతులు పండిస్తున్న పండ్లు కూరగాయల్లో ఈ అవశేషాలు ఎక్కువగా ఉన్నాయని పరిశోధకులు గుర్తించారు అందుకే తోటలున్న రైతులకు కృత్రిమ సూక్ష్మజీవులను అందించి ప్రయోగాత్మకంగా ఆయా నేలలో వాటిని విడిచి పరీక్షించాలన్న ప్రణాళికను సిద్ధం చేసుకున్నారు హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో కూరగాయలు పండ్లు పండించే కొందరు రైతులతో మాట్లాడి వారి అనుమతితో సూక్ష్మజీవాలను పంట పొలాల్లో చూపించమన్నారు సంతృప్తికరమైన ఫలితాలు వచ్చాక ఈ విధానానికి పేటెంట్ కోసం దరఖాస్తు చేయనున్నామని పరిశోధక విద్యార్థులు తెలిపారు......

### ప్రయోగం ఇలా...

ముందుగా ఎంపిక చేసిన ప్రాంతాల్లో నల్ల రేగడి ఎర్ర నేలల మట్టిని సేకరించారు అందులోకి రైతులు సాధారణంగా వినియోగించే మోతాదు కంటే నాలుగైదు రేట్లు అధికంగా సంహారక మందును ఇంజక్షన్ ద్వారా చూపించారు..../ సహజ సిద్ధమైన గాలి వెలుతురు లభించే చోట ఆ మట్టి నమూనాలను ఉంచి వాటిలోకి ఇంక్యుబేటర్ పెంచిన సూక్ష్మజీవులను పంపించారు వారం రోజులకు ఒకసారి మట్టి నమూనాలు సూక్ష్మజీవులను పరిశీలించారు. ప్రతి 40 నిమిషాలకు సూక్ష్మజీవులు రెట్టింపు అవుతున్నాయని గుర్తించారు.....,/ మూడు వారాల్లో మట్టి నమూనాల్లో క్రిమి సంహారక మందుల అవశేషాలు 75% నుండి 90 % తగ్గాయి ఈ ఫలితాల ఆధారంగా మరింత మెరుగైన స్థితికి చేరుకునేందుకు మళ్లీ ప్రయోగాలు చేశారు....../ ఇంక్యుబెటర్ నుంచి వెలుపలికి తీసిన సూక్ష్మజీవులు ఎదగాలంటే 37 డిగ్రీల ఉష్ణోగ్రత ఉండాలని తెలుసుకున్నారు రెండున్నరేళ్ల ప్రయోగాలు చేశాక అనుకున్న ఫలితాలు వచ్చాయని ప్రొఫెసర్ సందీప్తి తెలిపారు




# తెలంగాణలో ప్రకృతి వ్యవసాయం!

## 480 సమూహాల్లో కేంద్ర ప్రభుత్వం పథకం అమలు...

## 2025-26 లో60 వేల ఎకరాల్లో సాగు

అమృత్ తెలంగాణ హైదరాబాద్ ప్రతినిధి కేంద్ర ప్రభుత్వం జాతీయ ప్రకృతి వ్యవసాయ పథకాన్ని( ఎన్ ఎం ఎన్ ఎఫ్) తెలంగాణలో రెండేళ్ల పాటు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది సంప్రదాయ వ్యవసాయాన్ని శాస్త్రీయ దృక్పథంతో వ్యవసాయాన్ని లాభ సాటి మార్చి పర్యవరణ పరిరక్షణ కు దోదపడుతూ రైతు కుటుంబాలకు వినియోదారులకు రసాయనాల బెడద లేని ఆరోగ్య కర ఆహారాన్ని అందుబాటు లోకి తేవాలనే లక్ష్యంతో కేంద్ర వ్యవసాయ రైతు సంక్షేమ శాఖ వచ్చే రెండేళ్ల కాలానికి2481 కోట్లతో ఎన్ ఎం ఎన్ ఎఫ్ పథకానికి రూపకల్పన చేసింది కేంద్ర ప్రభుత్వం 60% వాటా క్రింద సుమారు రూ1584 కోట్లు ఖర్చు చేయునుండగా రాష్ట్రాలు 40 శాతం వాటా క్రింద సుమారు897 కోట్లు భరించాలి రాష్ట్రంలో2025బి26 సంవత్సరంలో 60 వేల ఎకరాల్లో ఈ పథకం క్రింద సాగు చేపట్టునున్నారు ఒక్క సమూహం( క్లస్టర్ )లో 125 ఎకరాల చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 480 సమూహాల్లో ప్రారంభించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తుంది



అమలు ఇలా సేంద్రియ వ్యవసాయానికి అవసరమయ్యే సహజ ఉత్పత్తులను అందుబాటులో ఉంచేందుకు అవసరాన్ని బట్టి జీవధార వనరుల కేంద్రాలు ఏర్పాటు చేస్తారు రాష్ట్రంలో దాదాపు 200 వరకు సహజ పద్ధతుల నమూనా వ్యవసాయ కేంద్రాలు నెలకొల్పుతారు ప్రతి సమూహంలో 8 మంది రైతులను శిక్షణ ఇస్తారు క్లష్టాల్లో కొత్త పథకం పై అవగాహన కల్పించేందుకు రైతుల మధ్య సహకారం పెంపొందించేందుకు ఇతరత్రా సాయం అందించేందుకు 500 మంది సాగు సహాయ కులను నియమిస్తారు జిల్లా బ్లాక్ గ్రామ డిపోలతో అనుసంధానం ద్వారా సహజ వ్యవసాయ ఉత్పత్తుల కు మార్కెటింగ్ అవకాశాలు కల్పిస్తారు కేంద్రం ఇచ్చే నిధుల తో పాటు రాష్ట్ర ప్రభుత్వం పరంగా రైతులను అన్ని విధాల ప్రోత్సహిస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు వారికి విత్తనాలు పరికరాలు అందిస్తామని పేర్కొన్నారు

# నాణ్యతకు మరో పేరు హిమాలయ సీడ్స్

అమృత్ తెలంగాణ నిజాంబాద్ న్యూస్ ప్రతి సంవత్సరంలో తెలంగాణ జిల్లాలో సాగు విస్తరణ పెరుగుతుందని శాస్త్రవేత్తల వ్యవసాయ అధికారుల సూచనలు సలహాలతో రైతులకు వరి విత్తనాలు అందిస్తున్నట్లు అంకాపూర్ హిమాలయ హైబ్రిడ్ సీడ్స్ ప్రోప్రేటర్ మల్లేష్ తెలిపారు వర్షాలు బాగా పడి పంటలు బాగా పండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ రైతులకు ఏరువాక శుభాకాంక్షలు తెలిపారు ముఖ్యంగా హిమాలయ హైబ్రిడ్ సీడ్స్ నుండి3663 సర్దార్ వరి విత్తనాలతో పాటు సన్నారకంలో జీకే ఆర్ ఎస్ టెంపర్ ఏ కె47 వెరైటీలతో అధిక దిగుబడులు వచ్చినట్లు తెలిపారు

రైతే రాజు అన్న పదాన్ని అక్షర సత్యం అని జిల్లా రైతులు నిరూపిస్తున్నారు ఎన్ని ఆటుపోట్లు ఎదురైన సాగునే నమ్ముకొని దేశంలోనే అంకాపూర్ గ్రామం పేరు తెచ్చుకోవడం ఆనందం వ్యక్తం చేశారు



హిమాలయ హైబ్రిడ్ సీడ్స్ ప్రొప్రైటర్ మల్లేష్

























## ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం ఆదిలాబాద్ ఆధ్వర్యంలో మండలంలోని సిరిసన్న గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.









అమృత్ తెలంగాణ:అదిలాబాద్ జిల్లా మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం ఆదిలాబాద్ ఆధ్వర్యంలో మండలంలోని సిరిసన్న గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ శ్రీమతి శ్యామలాదేవి పాల్గొన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ ప్రవీణ్ కుమార్, వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ శ్రీధర్ చౌహన్, కె.వికే శాస్త్రవేత్తలు డాక్టర్ కే రాజశేఖర్ డాక్టర్ డి మోహన్ దాస్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గ రైతులనుద్దేశించి వ్యవసాయం లో ఎరువులను మోతాదుకు మించి వాడకూడదని, రసాయన పురుగు మందులను తెగుళ్ల మందులను విచక్షణ రహితంగా వాడకూడదని, నేటిని ఆదా చేసుకోవాలని, పంట వైవిధ్యాన్ని పాటించాలని, నాణ్యమైన విత్తనాలను ఎంచుకోవాలని విత్తన రసీదులను భద్రపరచుకోవాలని, ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సాయి తేజ, మండల ఉద్యానవన అధికారి , అలేఖ్య, మండల పశుసంవర్ధక అధికారి డాక్టర్ శ్రవణ్ కుమార్, మండల ఎంపీడీవో , , సంబదిత వ్యవసాయ విస్తరణ అధికారులు, మాజీ సర్పంచ్ మాజీ ఎంపీటీసీ అభ్యుదయ రైతులు, తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారిణి అదిలాబాద్ గారి చే జారీ చేయనైనది.

## ఉట్నూర్ మండలం కొత్తగూడ లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు పెసర్లు, కందులు జిలుగు విత్తనాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



అమృత్ తెలంగాణ ఉట్నూర్ న్యూస్ : పెద్దవంగర మండలంలోని రైతు వేదిక ప్రాంగణంలో ఇటీవల ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా అందిస్తున్న ఫౌండేషన్ వరి విత్తనాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఖానాపూర్ శాసన సభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ గారు రైతులకు విత్తనాలను స్వయంగా పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా లిఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ రైతుల అభ్యున్నతికే రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోంది. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కోసం ప్రభుత్వం అందిస్తున్న నాణ్యత గల ఫౌండేషన్ వరి విత్తనాలు రైతులకు ఉచితంగా అందించడం ద్వారా భవిష్యత్తులో అధిక దిగుబడి సాధించేందుకు ఇది దోహదపడుతుంది అని అన్నారు.. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోధనల ద్వారా అభివృద్ధి చేసిన ఈ విత్తనాలు, కేవలం పంట దిగుబడిని పెంచడమే కాకుండా, రైతుల ఆర్థిక స్థితిని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. మన ఖానాపూర్ నియోజకవర్గం రైతులకు ప్రభుత్వం నుండి ఎలాంటి మద్దతు అవసరమైనా, అందించేందుకు నేను ప్రతిస్పందిస్తాను. రైతు సంక్షేమమే నా ప్రథమ కర్తవ్యం. ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి చర్య రైతుల బలోపేతానికి ఉద్దేశించిందే అని తెలిపారు.. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖాధికారి, రైతు సమాఖ్య నాయకులు, పార్టీ ముఖ్యనాయకులు, మరియు అనేక మంది రైతులు పాల్గొన్నారు. విత్తనాల పంపిణీ అనంతరం, అధికారులు విత్తనాల వాడక విధానం మరియు పంటల నిర్వహణపై రైతులకు అవగాహన కల్పించారు.






































# తెలంగాణాలో వరికి మద్దతు ధర 69 కి పెంపు

## హర్షం వ్యక్తం చేస్తున్నరైతులు



అమృత్ తెలంగాణ హైదరాబాద్, న్యూస్ కేంద్ర ప్రభుత్వం 2025-26 ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ కోసం వరి కనీస మద్దతు ధర ను క్వింటాలుకు రూ. 69 పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. దీంతో సాధారణ రకం వరి ధాన్యం క్వింటాల్ ధర రూ. 2,369కి, గ్రేడ్ ఏ రకం వరి క్వింటాల్ ధర రూ. 2,389కి చేరింది. ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ ఈ మేరకు ఆమోదం తెలిపింది. ఈ పెంపు తెలంగాణతో సహా దేశవ్యాప్తంగా వరి రైతులపై ప్రభావం చూపనుంది.

రైతుల్లో మిశ్రమ స్పందన:

కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంపై తెలంగాణ రైతాంగంలో మిశ్రమ స్పందన వ్యక్తమవుతోంది. ఒకవైపు మద్దతు ధర పెంపు కొంత ఊరటనిస్తుందని కొందరు రైతులు భావిస్తుండగా, మరోవైపు ఇది "కంటితుడుపు" చర్య అని మరికొందరు ఆక్షేపిస్తున్నారు. క్వింటాలుకు రూ. 69 పెంపు (కిలోకు 69 పైసలు) చాలా తక్కువని, పెరుగుతున్న సాగు ఖర్చులకు ఇది ఏమాత్రం సరిపోదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సాగు ఖర్చుల పెరుగుదల:

ప్రస్తుతం తెలంగాణలో ఎకరం వరి సాగుకు రూ. 28,000 నుంచి రూ. 30,000 వరకు ఖర్చవుతుందని రైతులు చెబుతున్నారు. కూలీల వేతనాలు, ఎరువులు, పురుగుమందుల ధరలు విపరీతంగా పెరగడంతో ఈ ఏడాది ఎకరాకు రూ. 35,000 నుంచి రూ. 42,000 వరకు ఖర్చు అవుతుందని అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో రూ. 69 పెంపు ఏమాత్రం సరిపోదని, పెట్టుబడి వ్యయంతో పోలిస్తే ఇది నామమాత్రపు పెంపు అని రైతులు, రైతు సంఘాలు వాదిస్తున్నాయి.

ఇతర పంటలకు మెరుగైన మద్దతు:

కేంద్రం వరితో పాటు ఇతర 14 ఖరీఫ్ పంటలకు కూడా కనీస మద్దతు ధరలను పెంచింది. ముఖ్యంగా పత్తికి క్వింటాలుకు రూ. 589 పెంచగా, నైజర్ సీడ్u200cకు రూ. 820, రాగులకు రూ. 596, నువ్వులకు రూ. 579 పెంచడం గమనార్హం. వరికి తక్కువ పెంపు, ఇతర పంటలకు మెరుగైన పెంపుపై రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

ముందుకున్న సవాళ్లు:

మద్దతు ధర పెంపు మాత్రమే కాకుండా, పంట చేతికొచ్చిన తర్వాత మద్దతు ధరకు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకునేందుకు సరైన వ్యవస్థ లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. దళారుల ప్రమేయం లేకుండా, సకాలంలో తమ పంటలను మద్దతు ధరకు అమ్ముకోగలిగితేనే ఈ మద్దతు ధర పెంపు రైతులకు నిజమైన ప్రయోజనం చేకూరుస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

మొత్తం మీద, తెలంగాణ వరి రైతులకు ఈ మద్దతు ధర పెంపు కొంతవరకు ఉపశమనం కలిగించినా, పెరుగుతున్న సాగు ఖర్చులు, మార్కెటింగ్ సవాళ్లను దృష్టిలో ఉంచుకుంటే ఇది పూర్తిస్థాయి పరిష్కారం కాదని స్పష్టమవుతోంది.

# విత్తనాలు, ఎరువుల కొనుగోళ్లలో రైతుల అప్రమత్తంగా ఉండాలి




కామారెడ్డి : అమృత్ తెలంగాణ: వానాకాలం సాగుకు విత్తనాలు, ఎరువులు సమకూర్చుకునే సమయంలో రైతులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ అన్నారు. గురువారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని వివిధ ఫెర్టిలైజర్ పెస్టిసైడ్ కొనుగోలు కేంద్రాలను తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి దరావత్ మోతిరాం నాయక్, జిల్లా నాయకులు గైని సాయిలు, ఎ సుధాకర్, కే బన్సీ నాయక్, మలోత్ కిషన్, మలోత్ గోవర్ధన్, లతో కలిసి శోభన్ సందర్శించారు. అనంతరం శోభన్ మాట్లాడుతూ పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చిన విత్తన కంపెనీలతో రైతులు మోస పోకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎరువులు కొనే ముందు లైసెన్స్ కలిగిన డీలర్ నుంచే ఎరువులు కొనుగోలు చేయాలని అన్నారు. విత్తనోత్పత్తి రాష్ట్రంగా ఉన్న తెలంగాణలో విత్తన చట్టం లేకపోవడం దారుణమన్నారు. అన్ని పంటల విత్తనాలు కలిసి రాష్ట్రానికి 20 లక్షల క్వింటాళ్లు కావాలన్నారు. రాష్ట్రంలో 444 విత్తన కంపెనీలు, 467 సీడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పనిచేస్తున్నాయని, వీటిని వ్యవసాయ శాఖ నియంత్రిం చలేకపోతున్నదని అన్నారు. నాణ్యత లేని విత్తనాలను సంస్థలు అమ్మడంతో ఏటా 5 లక్షల నుంచి 6 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బ తింటున్నాయని తెలిపారు. 5 సంవత్సరాలుగా రుణ ప్రణాళికను ప్రకటించడం గానీ, అమలు జరపడం గానీ చేయలేదన్నారు. ఎకరాకు రూ.7,500 రైతు భరోసా ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 6000కు తగ్గించిందని తెలిపారు. అదీ కూడా 2024 రబీ సీజన్‌లో ఇవ్వలేదన్నారు. 2025 యాసంగిలో 53.4లక్షలమందికి 72 లక్షల ఎకరాలకు రూ.4,366 కోట్లు మాత్రమే చెల్లించారని అన్నారు. ఆ తరువాత చెల్లింపులు చేయలేదన్నారు. 2025 %-% 26 వానాకాలం ప్రారంభమౌతున్నదని, 70 లక్షల మంది రైతులకు రూ.7,320 కోట్లు రైతు భరోసా కింద చెల్లించాల్సి ఉందని తెలిపారు. 18 నుంచి 59 ఏండ్ల వయస్సు కలిగిన రైతులకు మాత్రమే రూ.5 లక్షల బీమా వర్తింప చేస్తున్నారని అన్నారు. దీన్ని 65 ఏండ్లకు పెంచాలని కోరారు. బీమా ప్రీమియం వల్ల కంపెనీలకు వేలకోట్ల లాభాలు వస్తున్నాయని, కాబట్టి ప్రభుత్వమే ఒక శాఖను ఏర్పాటుచేస్తే ప్రస్తుతం చెల్లించే ప్రీమియంలో సగం ప్రీమియంతో బీమా పరిహారం చెల్లించొచ్చని తెలిపారు.రాష్ట్రంలో వ్యవసాయ శాఖ పనితీరు ప్రణాళికా బద్ధంగా లేదని విమర్శించారు. ప్రభుత్వ బడ్జెట్ అంచనాల ప్రకారం 2024 -25లో 35.25 లక్షల మంది రైతులకు రూ.90,792 కోట్ల పంట రుణాలు లక్ష్యంగా నిర్ణయించి రూ.60,713 కోట్లు (66.87శాతం) మాత్రమే పంపిణీ చేసినట్టు చెప్పారు. మొత్తం 72 లక్షల మంది రైతు కమతాలు ఉండగా బ్యాంకులు 45 లక్షల మందికి మాత్రమే రుణ సౌకర్యం కల్పిస్తున్నట్టు చెప్పారు. ఈ విధానం సరిచేసి అందరికీ పంట రుణాలు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం వారికున్న భూమి మేరకు ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తిరిగి ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజనలో చేరుతున్నామని ముఖ్యమంత్రి ప్రకటించారని, 2025 -26లో మొత్తం రైతుల పంటల ఆధారంగా 2025 జూన్ 15 నాటికి కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రీమియం చెల్లించాలన్నారు. బ్యాంకు రుణాలతో సంబంధం లేకుండా రైతులందరికీ పంటల బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. సన్న ధాన్యానికి క్వింటాకు రూ.500 బోనస్ మినహా మిగిలిన పంటలకు నిర్ణయించిన బోనస్ ఇవ్వడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విత్తన చట్టాన్ని అమోదించాలని, వ్యవసాయోత్పత్తుల నిల్వకు తగిన గోదాములను నిర్మించాలన్నారు. జిలుగు విత్తనాల ధరలు రూ. 1124, నుండి రూ.2137 పెంచిందని అన్నారు. వ్యవసాయ సంక్షోభం నుండి రైతులను రక్షించాల్సిన ప్రభుత్వం భారం మోపుతుందని అన్నారు. కార్పొరేట్లకే లాభాలు చేయడం కోసమే కనీస మద్దతు ధర నాటకమడుతుందని అన్నారు. స్వామినాథన్ కమిషన్ సూచనలను గత 11 సంవత్సరాలుగా పట్టించుకోలేదని అన్నారు. సి2ం50 శాతం కంటే తక్కువ కనీస మద్దతు ధరలను కేటాయించి రైతులను మోసం చేసిందన్నారు. దిగుమతి సుంకాలు 10 శాతం తగ్గించడం వలన ఆయిల్ ఫామ్ రైతులకు నష్టం జరుగుతుందని




# తెలంగాణలో ప్రకృతి వ్యవసాయం!

## 480 సమూహాల్లో కేంద్ర ప్రభుత్వం పథకం అమలు...

## 2025బి26 లో60 వేల ఎకరాల్లో సాగు



అమృత్ తెలంగాణ హైదరాబాద్ ప్రతినిధి కేంద్ర ప్రభుత్వం జాతీయ ప్రకృతి వ్యవసాయ పథకాన్ని( ఎన్ ఎం ఎన్ ఎఫ్) తెలంగాణలో రెండేళ్ల పాటు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది సంప్రదాయ వ్యవసాయాన్ని శాస్త్రీయ దృక్పథంతో వ్యవసాయాన్ని లాభ సాటి మార్చి పర్యవరణ పరిరక్షణ కు దోదపడుతూ రైతు కుటుంబాలకు వినియోదారులకు రసాయనాల బెడద లేని ఆరోగ్య కర ఆహారాన్ని అందుబాటు లోకి తేవాలనే లక్ష్యంతో కేంద్ర వ్యవసాయ రైతు సంక్షేమ శాఖ వచ్చే రెండేళ్ల కాలానికి2481 కోట్లతో ఎన్ ఎంఎన్ ఎఫ్ పథకానికి రూపకల్పన చేసింది కేంద్ర ప్రభుత్వం 60% వాటా క్రింద సుమారు రూ1584 కోట్లు ఖర్చు చేయునుండగా రాష్ట్రాలు 40 శాతం వాటా క్రింద సుమారు897 కోట్లు భరించాలి రాష్ట్రంలో2025బి26 సంవత్సరంలో 60 వేల ఎకరాల్లో ఈ పథకం క్రింద సాగు చేపట్టనున్నారు ఒక్క సమూహం( క్లస్టర్ )లో 125 ఎకరాల చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 480 సమూహాల్లో ప్రారంభించేందుకు ప్రభుత్వం సన్నాహాలుచేస్తుంది అమలు ఇలా సేంద్రియ వ్యవసాయానికి అవసరమయ్యే సహజ ఉత్పత్తులను అందుబాటులో ఉంచేందుకు అవసరాన్ని బట్టి జీవధార వనరుల కేంద్రాలు ఏర్పాటు చేస్తారు రాష్ట్రంలో దాదాపు 200 వరకు సహజ పద్ధతుల నమూనా వ్యవసాయ కేంద్రాలు నెలకొల్పుతారు ప్రతి సమూహంలో 8 మంది రైతులను శిక్షణ ఇస్తారు క్లష్టాల్లో కొత్త పథకం పై అవగాహన కల్పించేందుకు రైతుల మధ్య సహకారం పెంపొందించేందుకు ఇతరత్రా



సాయం అందించేందుకు 500 మంది సాగు సహాయ కులను నియమిస్తారు జిల్లా బ్లాక్ గ్రామ డిపోలతో అనుసంధానం ద్వారా సహజ వ్యవసాయ ఉత్పత్తుల కు మార్కెటింగ్ అవకాశాలు కల్పిస్తారు కేంద్రం ఇచ్చే నిధుల తో పాటు రాష్ట్ర ప్రభుత్వం పరంగా రైతులను అన్ని విధాల ప్రోత్సహిస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు వారికి విత్తనాలు పరికరాలు అందిస్తామని పేర్కొన్నారు


















# ప్రారంభమైన పత్తి సాగు..



మద్నూర్: అమృత్ తెలంగాణ: ఇటీవల కురిసిన వర్షాలకు మద్నూర్ మండలంలోని అవల్గావ్ శివారులో గురువారం వ్యవసాయదారులు కూలీలతో పత్తి పంట సాగును చేశారు. వానాకాలం పంట సాగులో భాగంగా పత్తి పంట సాగు ఈ ఏడాది మీరుగం కంటే ముందుగానే సాగు చేయడం విశేషం. ప్రతి సంవత్సరం జూన్ 7 లేదా 8 తేదీన మీరుగం వండుగ జరుపుకుంటారు. ఆ తర్వాత వర్షాలు పడగానే పంట సాగు చేస్తారు. ఈ ఏడాది మిరుగం కంటే ముందుగానే వర్షాలు పడి సాగుకు అనుకూలంగా ఉన్నట్లుగా వ్యవసాయదారులు భావిస్తూ ముందుగా ఒక పత్తి పంటకె ముగ్గు చూపుతూ సాగు చేస్తున్నారు. ఇక మిగతా పంటలు మిరుగం తర్వాతనే సాగు చేసే విధంగా వ్యవసాయదారులు ఆలోచనలో ఉన్నారు. పత్తి పంట సాగుతో ఈ ఏడాది వానాకాలం పంట సాగు ప్రారంభమైనట్లే జూన్ మాసం సాగుకు అనుకూలమని, వ్యవసాయదారులు భావిస్తారు మీరుగం ముందైనా తర్వాత అయినా పంట సాగు కొందరు వ్యవసాయదారులు ధైర్యంగా చేస్తున్నారు. పత్తి పంట సాగు రైతులకు వర్షాలు ఏ విధంగా సహకరిస్తాయి అనేది వచ్చే 10, 15, రోజులు సమయం వేచి చూడవలసిందే వర్షాలు కురిస్తే సాగు రైతులకు అనుకూలం వర్షాలు పడకపోతే నష్టం వాటిల్లే అవకాశాలు ఉంటాయని రైతులు భావిస్తున్న కూడా సాగు మాత్రం చేస్తున్నారు

# రికార్డు స్థాయిలో వరిధాన్యం కొనుగోలు..



సిరిసిల్ల : అమృత్ తెలంగాణ:ఇందిరా మహిళా శక్తిలో భాగంగా మహిళా సంఘాలకు ఆర్థికంగా లబ్ధి చేకూర్చేలా రాష్ట్ర ప్రభుత్వం ఐకెపి కింద వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధిక శాతం మంజూరు చేసింది. ఇందులో భాగంగా జిల్లాలో యాసంగి ధాన్యం కొనుగోలు కోసం 190 కేంద్రాలను ఎక్కువ మొత్తంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మహిళ సంఘాల కు కేటాయించారు. అకాల వర్షాలు, వాతావరణ కారణాలతో రైతుల ధాన్యం ఉత్పత్తులు పాడవకూడదని ఉద్దేశంతో ఏప్రిల్ మొదటి వారంలో 242 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంబించి 42,119 రైతుల నుండి 625 కోట్ల విలువైన 2.7 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ను రికార్డు స్థాయిలో కొనుగోలు చేశారు.

మహిళా సంఘాల ద్వారా రూ .470 కోట్ల విలువైన ధాన్యం సేకరణ జిల్లాలో 190 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా 470 కోట్ల విలువైన 2.2లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 32,556 రైతుల నుంచి సేకరించారు. వీటిలో మొత్తం 190 కేంద్రాలు సేకరణ అనంతరం మూసివేశారు. . వీటిలో 32,087 మంది రైతుల వివరాలు ఆన్లైన్ లో నమోదు చేయగా, 415 కోట్ల రూపాయలు రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ అయ్యాయి. మిగతా రైతుల బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు త్వరలో జమ కానున్నాయి.మహిళా సంఘాలకు రూ. 6 కోట్ల కమిషన్ ఇందిరా మహిళా శక్తిలో భాగంగా దాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లాలో భారీ సంఖ్యలో కేటాయించగా, కొనుగోలు సజావుగా పూర్తి చేశారు. ధాన్యం సేకరణ తుది దశకు చేరుకుంది. ఐకేపీ ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులు సేకరించిన ధాన్యం ఒక క్వింటాలుకు రూ.32 కమిషన్ గా ప్రభుత్వం నిర్ణయించింది. ఈ లెక్కన జిల్లాలోని మహిళా సంఘాలకు దాదాపు 6 కోట్ల రూపాయల కమిషన్ కింద దక్కనుంది. ఇంత కమిషన్ రావడానికి ప్రధానంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కారణమని మహిళా సంఘాలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నాయి.ఈ సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఈ నెల 9న జిల్లాలోని ఐకేపీ కొనుగోలు కేంద్రాల మహిళా సంఘాల సభ్యులు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కు కృతజ్ఞతలు తెలుపుటకు సభ ను నిర్వహించనున్నారు.

# నూతన విత్తన చట్టం రూపకల్పనకు కృషి
## :తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి



సమావేశంలో హాజరైన బోరంచు శ్రీకాంత్ రెడ్డి



జిల్లా అధికారులతో మాట్లాడుతున్న రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్: నూతన విత్తన చట్టం -2025 రూపకల్పనలో రైతుల సూచనలు తీసుకొని త్వరలో అమలులోకి వచ్చేలా చర్యలు చేపడతామని తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ శ్యామాలదేవి,కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డితో కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన విత్తన చట్టం-2025 ముసాయిదా తయారి కోసం ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులు, జిల్లాకు చెందిన వ్యవసాయ శాఖ అధికారులు, సీడ్ ఆర్గనైజర్లు, విత్తన కంపెనీ ప్రతినిధులు, డీలర్లు, రైతుల అభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్వేష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధి ఈవిత్తన చట్టం ముసాయిదా కమిటీని ఏర్పాటు చేయడంతో అర్థం చేసుకోవచ్చని తెలిపారు. అందరి సూచనలు సలహాలు పరిగణలోకి తీసుకుని విత్తన చట్టం ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు.

# రైతుల శ్రేయస్సే మా సొసైటీ లక్ష్యం



జమ్మికుంట :అమృత్ తెలంగాణ: జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ధర్మారం గ్రామప్రాథమిక వ్యవసాయ సహకర సంఘ నూతన భవన నిర్మాణానికి ఆ గ్రామంలో గురువారం సింగిల్ విండో అధ్యక్షులు కట్టంగూరి శ్రీకాంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి వొడతల ప్రణవ్ బాబు నూతన భవనం కోసం ఎస్ డి ఆర్ ఎఫ్ నిధుల నుండి 20 లక్షల రూపాయలు కేటాయించడం జరిగిందని ఆయన తెలిపారు. నిధులు కేటాయించినందుకు శ్రీకాంత్ రెడ్డి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మేడిపల్లి మొగిలి , డైరెక్టర్లు పోల్నేని జగన్ రావు , పాత టి ఆర్ వి ప్రసాద్,మహేష్ భాస్కర్ , మేడిపల్లి శ్రీనివాస్ , పొన్నం రమణ , పూరెల్లి భద్రయ్య, బండి స్వరూప , చేనేత సహకార సంఘం చైర్మన్ పెండెం సర్వేశం , మాజీ సర్పంచ్ పైడిపల్లి ఆంజనేయులు ,సొసైటీ సీఈఓ గిర్నిటి శ్రీనివాస్ , సంఘం సభ్యులు, రైతులు,వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# సబ్సిడీపై జనుము, జీలుగా విత్తనాలు: ఎమ్ఏఓ రమేష్



శామీర్ పేట: అమృత్ తెలంగాణ:సబ్సిడీపై జనుము జీలుగా విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని శామీర్ పేట మండల వ్యవసాయ అధికారి సిహెచ్ రమేష్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. పచ్చిరొట్ట విత్తనాలు వేయడం వలన భూమి సారవంతం పెరిగి పంట దిగుబడులు పెరుగుతాయని తెలిపారు. పచ్చిరొట్ట ఎరువులు జనుము, జీలుగా విత్తనాలు 50 శాతం సబ్సిడీపై అందుబాటులో ఉన్నాయని, జనుము 40 కిలోల బస్తా పూర్తి ధర రూ.5020/- , సబ్సిడీ రూ.2510/- రైతు ధర రూ.2510/- రేటుకు అందిస్తున్నాము. జీలుగా 30 కిలోల బస్తా ధర రూ.4276/- సబ్సిడీ రూ.2138/- రైతు ధర రూ.2138/- అందుబాటులో ఉందని తెలిపారు. విత్తనాలు తీసుకోవాలనుకునే రైతులు తమ పట్టాపాస్తు పుస్తకం, ఆధార్ జిరాక్స్ కాపీలతో ఏమ్ఏఓ లను సంప్రదించాలని తెలిపారు.

# ఎమ్మార్పీ ధరలకే అమ్మకాలు చేపట్టాలి: ఏవో



మద్నూర్ .అమృత్ తెలంగాణ:ఎరువుల దుకాణదారులు రైతులకు అమ్మే ఎరువులు ఎమ్మార్పీ ధరలకే అమ్మాలని అధిక ధరలతో అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని మద్నూర్ మండల వ్యవసాయ అధికారి రాజు హెచ్చరికలు జారీ చేశారు. గురువారం నాడు మద్నూర్ మండలంలో మద్నూర్ సొసైటీ మరియు పలు ఎరువుల దుకాణాలను ఆయన తనిఖీ చేయడం జరిగింది. సొసైటీ యందు యూరియా మరియు డి ఏ పి అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ రైతులు అవసరమైన ఎరువులు సొసైటీ నుండి తీసుకువెళ్లాలని సూచించారు. అలాగే ప్రైవేటు ఎరువుల వ్యాపారులు ఎరువులను ఎమ్మార్పీ ధరకే అమ్మాలని హెచ్చరించడం జరిగింది. వచ్చిన స్టాక్ ఎప్పటికప్పుడు వ్యవసాయ అధికారినీ తెలియజేయాలి, రోజు వారి స్టాక్ ఎంత ఉందో స్టాక్ బోర్డ్ పెట్టాలి. ఈపాస్ ద్వారానే రైతులకు అమ్మాలి.రైతులు స్పిక్ డి ఏ పి కాకుండా అన్ని డి ఏ పి లను తీసుకోవాలని అన్ని డి ఏ పి లలో 18.46.0 నే ఉంటుంది కావున రైతులు గమనించి అన్ని కంపెనీల ఎరువులను తీసుకోవాలని సూచన చేయడం జరిగింది.













# వర్షాకాలం వరద నష్ట నివారణపై కలెక్టర్లకు మంత్రి పొంగులేటి సూచనలు:



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

అమృత్ తెలంగాణ హైదరాబాద్ న్యూస్ : రాష్ట్రంలో వర్షాకాలం నేపథ్యంలో వరదల కారణంగా జరిగే నష్టాన్ని నివారించేందుకు అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. హైదరాబాద్ లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో కృష్ణ, గోదావరి నదుల పరివాహక జిల్లాల కలెక్టర్లతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఈసారి సాధారణం కంటే అధిక వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించిందని, అందుకే అధికారులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. అన్ని శాఖల సమన్వయంతో వరదల వల్ల ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. గతంలో వరదలతో నష్టం జరిగిన ప్రాంతాల్లో ముందే రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. భారీ వర్షాలు, వరదల వల్ల తలెత్తే ఏమైనా సమస్యలు, నివేదికలను తక్షణమే ప్రభుత్వానికి అందజేయాలన్నారు. జిల్లాలో గతంలో సంభవించిన వరదలపై అధ్యయనం చేసి ఇప్పటికే సంబంధిత శాఖల అధికారులతో సమీక్షలు నిర్వహించామని, ఎలాంటి అపాయాలు లేకుండా ముందస్తుగా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్లు తెలిపారు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, ఆయా జిల్లాల కలెక్టర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వనదేవతలకు ప్రత్యేక మొక్కులు చెల్లించిన మంత్రి సీతక్క



తాడ్వాయి :అమృత్ తెలంగాణ: ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారం లో ఒక కోటి 98 లక్షల తో నిర్మించిన, సమ్మక్క- సారలమ్మ జాతర, మేడారం పూజారుల అతిథి గృహ సముదాయ భవనం ను గురువారం రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలిసి ప్రారంభించారు. మొదట మంత్రి సీతక్క సమ్మక్క సారలమ్మ వనదేవతలను దర్శించుకున్నారు. పూజారులు ఎండోమెంట్ అధికారులు ఆలయ సాంప్రదాయాల ప్రకారం డోలు వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. సమ్మక్క- సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు వనదేవతలకు ఇష్టమైన పసుపు కుంకుమ చిరే సారే సమర్పించి ప్రత్యేకము కొలిచలించారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ ఈవో వీరస్వామి, ఓ ఎస్ డి రవీందర్, పూజారుల సంఘం అధ్యక్షులు సిద్దబోయిన జగ్గారావు, పరిశీలకులు ఎన్ కవిత, పూజార్లు, మునీందర్, మహేశ్, నితిన్,కొక్కెర కిష్టయ్య, కాకా వెంకటేశ్వర్లు, కాక కిరణ్, కాక సారయ్య, దెబ్బకట్ల గోవర్ధన్, బోజా రావు, క్రాంతి సూపర్డెంట్ మరియు దేవస్థాన సిబ్బంది, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటండి పర్యావరణాన్ని కాపాడండి: కలెక్టర్



ఆర్మూర్ :అమృత్ తెలంగాణ: మొక్కలు నాటండి పర్యావరణాన్ని కాపాడండి అని ప్రజలకు గ్రీన్ ఛాలెంజ్ తెల్పిన జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు, జాతీయ అవార్డు గ్రహీత సామజిక సేవకులు పట్వారీ తులసిలు అన్నారు. పట్టణ జాతీయ అవార్డు గ్రహీత సామాజిక సేవకులు తులసి కుమార్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో కమిషనర్ సాయి చైతన్య మర్యాదపూర్వకంగా కలిసి పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలను అందజేసి ప్రజలకు గ్రేన్ చాలెంజ్ నీ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ..ప్రతి ఒక్కరూ ప్రభుత్వ కార్యాలయాల్లో కళాశాలలో పాఠశాలలో ప్రజలు తమ ఇంటి ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు. కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వహించి తమ కర్తవ్యంగా భావించి మొక్కలను నాటాలని సందేశాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా పట్వారి సేవలు అభినందనీయమని స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో వారి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు నేస్తం

## ముధోల్ వ్యవసాయ పరిశోధన కేంద్రం .. ఆధునిక వ్యవసాయానికి బాటలు వేస్తూ...



ముధోల్ : తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ రంగం అభివృద్ధి, రైతుల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చర్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో నడుస్తున్న ముధోల్ వ్యవసాయ పరిశోధన కేంద్రం, తన "రైతు నేస్తం" కార్యక్రమం ద్వారా గణనీయమైన ప్రగతిని సాధిస్తోంది. ఆధునిక వ్యవసాయ పద్ధతులను రైతులకు చేరువ చేస్తూ, వారి సమస్యలకు సాంకేతిక పరిష్కారాలను అందిస్తూ, దిగుబడులను పెంచడంలో ఈ కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తోంది. రైతులకు అండగా నిలబడి, వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపుతూ, ముధోల్ పరిశోధన కేంద్రం వ్యవసాయ రంగంలో నూతన అధ్యాయాన్ని లిఖిస్తోంది.

"రైతు నేస్తం" – ఒక సమగ్ర, దూరదృష్టి గల కార్యక్రమం

"రైతు నేస్తం" అనేది కేవలం ఒక పథకం కాదు, ఇది రైతులు, శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు, విద్యార్థులు ఒకే వేదికపైకి వచ్చి సమస్యలను చర్చించి, పరిష్కారాలను కనుగొనే ఒక సమగ్ర వేదిక. దీని ద్వారా వ్యవసాయంలో ఎదురయ్యే సవాళ్లను సమష్టిగా ఎదుర్కొనే స్ఫూర్తిని రగిలిస్తున్నారు. ఈ కార్యక్రమం కింద అనేక వినూత్న చర్యలు చేపడుతున్నారు:


వీడియో కాన్ఫరెన్స్‌ల ద్వారా తక్షణ సమస్యల పరిష్కారం: రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్‌లను అనుసంధానం చేయడం ద్వారా, రైతులు తమ గ్రామాలను వదలకుండానే



వ్యవసాయ శాస్త్రవేత్తలు, నిపుణులు, ఉన్నతాధికారులతో నేరుగా సంభాషించే అవకాశం కల్పించారు. దీనివల్ల పంట తెగుళ్లు, పోషకాల లోపం, విత్తన ఎంపిక వంటి అనేక అంశాలపై తక్షణ సలహాలు, సందేహాల నివృత్తి జరుగుతోంది. ఇది సమయం, డబ్బు ఆదా చేయడమే కాకుండా, రైతులకు అవసరమైన మార్గదర్శకత్వాన్ని సకాలంలో అందిస్తోంది.

ఆన్‌లైన్ సలహాలు, సూచనలతో అందుబాటులో సమాచారం: ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూ, రైతులు తమ పంటలకు సంబంధించిన సలహాలు, సూచనలను ఆన్‌లైన్‌లో పొందే సదుపాయం కల్పించారు. స్మార్ట్‌ఫోన్‌లు, ఇంటర్‌నెట్ వినియోగం పెరిగిన నేపథ్యంలో, ఈ సేవ రైతులు తమ వేలికొనల వద్దే సమాచారాన్ని పొందేందుకు తోడ్పడుతుంది. ఇది తక్షణ సహాయంతో పాటు, వ్యవసాయ సమాచారాన్ని సులభతరం చేస్తుంది.

అనుభవాల పంచుకోవడంలో పరస్పర సహకారం: "రైతు నేస్తం" కేవలం నిపుణుల సలహాలకే పరిమితం కాకుండా, రైతులు తమ సాగు అనుభవాలను, విజయ గాథలను, ఎదురైన సవాళ్లను ఇతర రైతులతో పంచుకునే అవకాశం కల్పిస్తోంది. ఇది ఒకరికొకరు సహాయం చేసుకునే, స్ఫూర్తినిచ్చే వాతావరణాన్ని సృష్టిస్తుంది. అనుభవజ్ఞులైన రైతులు తమ జ్ఞానాన్ని నూతన రైతులతో పంచుకుంటూ, ఒకరికొకరు తోడుగా నిలబడుతున్నారు.




నియమిత కార్యక్రమాలతో నిరంతర మార్గదర్శకత్వం: విస్తరణాధికారులు ప్రతి మంగళవారం, శుక్రవారం అన్నదాతలతో "రైతు నేస్తం" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ నియమిత సమావేశాల ద్వారా రైతులు తమ సమస్యలను సమర్పించవచ్చు, కొత్త సాంకేతికతలను గురించి తెలుసుకోవచ్చు, నిపుణులతో సంభాషించవచ్చు. ఇది రైతులకు నిరంతర మార్గదర్శకత్వాన్ని అందిస్తూ, వారిని వ్యవసాయంలో ముందుండి నడిపిస్తోంది.

"రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" – క్షేత్రస్థాయి పరిశోధన: వ్యవసాయ శాఖ సహకారంతో చేపట్టిన "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా సాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా, శాస్త్రవేత్తలు, వ్యవసాయ విద్యార్థులు నేరుగా గ్రామాలకు వెళ్లి రైతులతో ముఖాముఖిగా మాట్లాడి, క్షేత్రస్థాయిలో వారి సమస్యలను అర్థం చేసుకుంటున్నారు. తక్కువ యూరియా వాడకం, రసాయనాల వినియోగాన్ని తగ్గించడం, నీటి ఆదా పద్ధతులు, పంట మార్పిడి వంటి అంశాలపై విస్తృత అవగాహన కల్పిస్తున్నారు. ఇది రైతులకు ఆచరణాత్మకమైన పరిష్కారాలను అందిస్తూ, సుస్థిర వ్యవసాయానికి దోహదపడుతుంది.

ముధోల్ పరిశోధన కేంద్రం – అంకితభావంతో కృషి

ముధోల్ వ్యవసాయ పరిశోధన కేంద్రం ఈ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ, స్థానిక రైతుల అవసరాలకు అనుగుణంగా పరిశోధనలు నిర్వహిస్తోంది. నూతన పంట రకాల అభివృద్ధి, నాణ్యమైన విత్తనాల ఉత్పత్తి, తెగుళ్ల నివారణకు సమర్థవంతమైన పరిష్కారాలు కనుగొనడం వంటి వాటిపై ఈ కేంద్రం దృష్టి సారించింది.

ముఖ్యంగా, "నాణ్యమైన విత్తనం – రైతు నేస్తం" కార్యక్రమంలో భాగంగా పరిశోధన స్థానాల ద్వారా ఉత్పత్తి చేయబడిన నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసిన అభ్యుదయ రైతులకు పంపిణీ చేస్తున్నారు. ఈ విత్తనాలను సాగు చేసి, తదుపరి పంట ద్వారా ఉత్పత్తి అయిన విత్తనాలను తోటి రైతులకు తక్కువ ధరకే అందించడం ద్వారా గ్రామ స్థాయిలో విత్తన స్వయం సమృద్ధిని సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇది రైతులకు ఆర్థికంగా లాభదాయకం కావడమే కాకుండా, విత్తన నాణ్యతను పెంచి, దిగుబడులను స్థిరీకరించడంలో సహాయపడుతుంది.

భవిష్యత్ లక్ష్యాలు: తెలంగాణను విత్తన భద్రతలో ఆదర్శంగా నిలపడం

ముధోల్ వ్యవసాయ పరిశోధన కేంద్రం, "రైతు నేస్తం" కార్యక్రమం ద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని విత్తన భద్రతలో దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలపాలని కృషి చేస్తోంది. రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబిస్తూ, అధిక దిగుబడులు సాధించి, ఆర్థికంగా బలోపేతం కావడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఆశయం.

ఈ ప్రయత్నం కేవలం రైతులకు మాత్రమే కాకుండా, మొత్తం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కూడా బలం చేకూరుస్తుంది. వ్యవసాయ ఉత్పత్తుల పెరుగుదల, నాణ్యమైన విత్తన లభ్యత, మరియు రైతుల జీవితాల్లో స్థిరత్వం వంటి అంశాలు తెలంగాణను వ్యవసాయ రంగంలో మరింత ఉన్నత స్థానానికి తీసుకువెళ్తాయి. ముధోల్ వ్యవసాయ పరిశోధన కేంద్రం మరియు "రైతు నేస్తం" కార్యక్రమం ద్వారా భవిష్యత్తులో తెలంగాణ వ్యవసాయం మరింత సుసంపన్నం అవుతుందని నిస్సందేహంగా చెప్పవచ్చు.















Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com